www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 జనవరి 2024



జగనన్నా.. మెగా డిఎస్‌సి ఎక్కడ...? : డివైఎఫ్ఐ

బద్వేల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు మెగా డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిన జగనన్న మడమ తిప్పడం అంటే ఇదేనా అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న ఒక్క మెగా డీఎస్సీ కూడా విడుదల చేయకపోవడం దారుణం అన్నారు నిరుద్యోగులు డిఎస్‌సి కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో వేలకు వేలాది రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టి కోచింగులు తీసుకుంటున్నారని చెప్పారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువతీ యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. నోటిఫికేషన్ విడుదల చేయాలని గతంలో ఎమ్మెల్యే వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేదన్నారు.


మాట్లాడుతున్న డిఇఒ రాఘవరెడ్డి, హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు



సృజన, మానసిక వికాస సమ్మేళనమే

బాలోత్సవం


బాలోత్సవంలో కోలాటం నృత్యం చేస్తున్న విద్యార్థినులు

- డిఇఒ రాఘవరెడ్డి వెల్లడి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సృజన, మానసికోల్లాస సమ్మేళనమే బాలోత్సవానికి చిరునామా అని డిఇఒ ఎద్దుల రాఘవరెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ డాక్టర్ ఎ.ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలోని సెయింట్‌జోసెఫ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పరిశ్రమల శాఖ రిటైర్డు డిప్యూటీ డైరెక్టర్ బి.గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన బాలోత్సవం నిర్వహించారు. తొలుత ప్రభాకరరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ రాఘవరెడ్డి మాట్లాడుతూ పాశ్చాత్యదేశాల్లో బాలల హక్కులకు బ్రహ్మరథం పడతారన్నారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో ప్రహ్లాదుని దగ్గర నుంచి బాలల హక్కుల వికాసానికి ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు. పాఠశాలల్లో చివరి రెండు పీరియడ్లలో బాలల హక్కుల పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో ఒత్తిడి పెరిగిపోయిందని, ఇటువంటి ఒత్తిడికి బాలోత్సవాలు విరుగుడు కలిగిస్తాయని తెలిపారు. బాలోత్సవ కమిటీ 42 విభాగాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తోందని కొనియాడారు. చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాల్సిన అవసరం ఏర్పడిందని ఉద్బోధించారు. పాటలు, శ్లోకాలు, మాటలనే అంశాలను మంత్రాలుగా భావించి అభ్యాసం చేయాలన్నారు. నైతిక విలువలను కలిగి ఉండడంతోపాటు జ్ఞానంతోపాటు లోకజ్ఞానాన్ని అలవరుచుకోవాలని తెలిపారు. రిటైర్డు జాయింట్ డైరెక్టర్ ఆలపాటి పిచ్చయ్యచౌదరి మాట్లాడుతూ బాలల హక్కులను ప్రభుత్వానికి వదిలేయడం తగదని, ప్రభుత్వం తోపాటు ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల్లో మానవతా విలువల పెరుగుదల, మెరుగైన సృజన, వ్యక్తిత్వ వికాసానికి విద్యాజ్ఞానమే ఉపకరి స్తుందన్నారు. డాక్టర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళనలతో కూడి ఉందన్నారు. చదువు ఒక్కటే ఎదుగుదలకు పరిష్కారమని భావించడం సమంజ సమేనని, కానీ పిల్లలందరూ డాక్టర్లు, ఇంజినీర్లు కావాలనే ధోరణిని మానుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి


బాలోత్సవంలో భాగంగా వ్యాసరచన పరీక్షలురాస్తున్న విద్యార్థులు

సానబట్టడంపై దృష్టి సారించాలన్నారు. నీట్, జెఇఇ ర్యాంకులు రాని వారిపట్ల సమాజం వ్యతిరిక్త ధోరణితో ప్రవరిస్తుండడం ఆందోళనకరమన్నారు. ప్రముఖ కవులు సత్తార్‌ఫైజీ, బాలయల్లారెడ్డి మాట్లాడుతూ బాలోత్సవాలు నిర్వహించాలనే ఆలోచన రావడం అద్భుతమని కొనియాడారు. బాలల వికాసానికి, అభివృద్ధి, సంక్షేమాలకు శ్రీకారం చుట్టడమేనని తెలిపారు. సమాజంలోని 64 కళల్లో తమకు ఎన్ని వస్తున్నాయోనని, తమ నేర్చుకోవాల్సినవి ఎన్ని ఉన్నాయోనని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాలోత్సవ కమిటీ సభ్యులు లక్ష్మీరాజా మాట్లాడుతూ పిల్లలో దాగి ఉన్న సృజనను వెలికి తీయడానికి బాలోత్సవానికి రూపకల్పన చేశామన్నారు. ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలకు లభించిన ఆదరణ చూసి బాలోత్సవాలను పూనుకున్నామని తెలిపారు. మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్ రోహిణి మాట్లాడుతూ బాలోత్సవాన్ని గెలుకునేందుకు శ్రమించాలన్నారు. అవార్డులు, బహుమతులు లభించని విద్యార్థులు నిరుత్సాహానికి గురిగాకుండా వచ్చే ఏడాది నిర్వహించే బాలోత్సవంలో అవార్డులు, గుర్తింపు లభించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం బాలోత్సవ కమిటీ నిర్వాహకులు వేమన, పుట్టపర్తి, లక్కోజి ప్రాంగణాల్లో నిర్వహించనున్న కళలను విభాగాలుగా విభజించి అకడమిక్, నాన్‌అకడమిక్ విభాగాల్లో పోటీలను నిర్వహించారు. అనంతరం ఆయా విభాగాలుగా ఎంట్రీలు నమోదు చేసుకున్న సుమారు రెండు వేల మంది విద్యార్థులు సాయంత్రం ఐదు గంటల వరకు తమ ప్రదర్శనల్ని నిర్వహించడానికి పోటీ పడడం అబ్బురాన్ని కలిగించింది. జానపద, శాస్త్రీయ సంగీత, చారిత్రక పోరాట, వ్యాస పరీక్షల విన్యాసాలను అసమాన రీతిలో ప్రదర్శించడంతో సందర్శకులతో ప్రాంగణమంతా నిండి పోయింది. ప్రతి విభాగంలో విద్యార్థుల బృందం నిర్వహించిన ప్రదర్శనలతో సంభ్రమాశ్చర్యాలతో కరతాళ ధ్వనులతో చూస్తుండిపోవడం విస్మయాన్ని కలిగించింది. బాలోత్సవ కార్యక్రమంలో తవ్వా సురేష్‌రెడ్డి, రిటైర్డు డిప్యూటీ డిఇఒ నాగమునిరెడ్డి, బాలోత్సవ కమిటీ సభ్యులు పి.మహేష్, సునీత, మృత్యుంజరావు, ఉషా తులసి, ఎల్లేశ్వ రరావు, వెంకటేశ్వర్లు, మధు, శివరాం, నాగమునిరెడ్డి, దేవదత్తం, అరుణ, రవికుమార్, వెంకటసుబ్బయ్య, జిల్లా నలుమూలల నుంచి సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రొద్దుటూరులో ఒంటికాలిపై నిల్చుని దండాలు పెడుతున్న అంగన్వాడీలు

ఒంటికాలితో నిరసన

25వ రోజూ కొనసాగిన అంగన్వాడీల సమ్మె

పోరుమామిళ్ల : జీతాలు పెంచే వరకు అంగన్వాడీల పోరాటం ఆగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు శుక్రవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 25వ రోజున సమ్మెలో భాగంగా శుక్రవారం గోవింద నామాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల పైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అల్టిమేట్ జారీ చేసి భయభ్రాంతులను చేయడం చాలా దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు మేరీ, దస్తగిరిమ్మ జ్యోతిమ్మ రేణుక, రమాదేవి, విజయమ్మ, శ్రీదేవి, లక్ష్మీదేవి, సిఐటియు మండల నాయకులు బొజ్జ చిన్నయ్య పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** పట్టణంలోని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు సామూహికంగా సెల్ ఫోన్లకు పూజ చేసి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు యూనియన్ నాయకులు భాగ్యమ్మ మాట్లాడుతూ 25 రోజుల నుంచి నిరోధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణం అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం వస్తే తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తామని అన్నారు. ఇప్పుడున్న నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో కుటుంబ పోషణ భారం అవుతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని,మినీ అంగన్వాడి సెంటర్లు మెయిన్ సెంటర్లుగా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాసరి విజయ్ లక్ష్మీదేవి, జ్యోతి, నరసమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు. **చాపాడు :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, రమణ, టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరింది. మోకాళ్లపై కూర్చుని చేతులెత్తి దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వేంపల్లె, చక్రాయపేట, వేముల అంగన్వాడీల మహిళాలు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు అన్నారు. శుక్రవారం పులివెందుల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారి (సిడిపిఒ) కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 25వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా చేతులు జోడించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బద్వేలు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం నిరాకరించడం అమానుషమాని పేర్కొన్నారు. 25 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రిలో, ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని, సమ్మెను ఉక్కుపాదంతో అణిచివేయడానికి ప్రయత్నం చేయటం సబబు కాదని పేర్కొన్నారు. సమ్మె భవిష్యత్తులో మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు సుభాషిని, నాయకురాలు జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ, ,కృష్ణవేణి, ప్రవీణ పాల్గొన్నారు. **మైదుకూరు:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ మైదుకూరులో అంగన్వాడీలు ఒంటి కాలుపై నిలుచుని తమ నిరసనను తెలిపారు. స్థానిక సిడిపిఒ కార్యాలయం ముందు 25వ రోజు శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరసన తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు పార్థసారది మద్దతు పలికారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు ధనలక్ష్మి, .జి.లక్ష్మి, చెన్నమ్మ, ఎఐటియుసి నాయకులు శివరాం, కార్యకర్తలు పాల్గొన్నార. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 25వ రోజు శుక్రవారం అంగన్వాడీలు ఒంటి కాలిపై నిల్చుని దండం పెడుతూ నిరసన తెలియజేశారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలు 25 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సరైనటువంటి పద్ధతి కాదన్నారు. బాలింతలు గర్భవతులు చిన్నపిల్లలు అంగన్వాడీల సమ్మెతో ఎంతో ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ,సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్,ఏఐటిసి నాయకులు విజయ, మంజుల,అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి,రాజీ,సువార్తమ్మ,నాగలక్ష్మి,పద్మ,కృష్ణవేణి, లక్ష్మీదేవి,నిర్మల,శివమ్మ,గురుదేవి మరియు అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు వీరికి మద్దతుగా టిడిపి రాష్ట్ర నాయకులు పార్థసారథి రెడ్డి సంఘీభావం తెలపడం జరిగింది ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు నాగరత్నాచారి మద్దతు తెలిపారు.


జమ్మలమడుగు : సెల్‌ఫోన్లకు పూజలు చేస్తున్న అంగన్వాడీలు

పొర్లుదండాలతో మున్సిపల్ కార్మికుల నిరసన

11వ రోజూ కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి - బద్వేలు

మున్సిపల్ ఉద్యోగ- కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజులో భాగంగా శుక్రవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ పొర్లుదండాలతో కార్మికులు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ కోశాధికారి కాలువ శివకుమార్, యూని యన్ పట్టణ అధ్యక్షుడు పులి శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, నేలటూరు పాలయ్య, బద్వేలు ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య, ఇండ్ల చంద్రశేఖర్, తేళ్ల కిరణ్, పాతర పెంచల వరప్రసాద్ పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** మునిసిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జి. ఏసుదాసు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 11 రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు చేస్తున్న సమ్మె కు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జి.ఏసుదాస్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కో -ఆర్డినేటర్ మంచాల. పుష్పరాజ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు నాగన్న, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి. విజయ్, ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ బాధ్యుడు ఏ. వినయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పద ముత్తం .రాజేష్, మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** తమ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవా రానికి 11వ రోజుకు చేరుకుంది. కార్మికులు బిక్షాటన చేసి వచ్చిన డబ్బుతో మున్సిపల్ కార్యాలయం ఎదుటే వంట చేసుకొని రోడ్డుమీద అన్నం తిన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘ (సిఐటియు అనువంధం) ఆధ్యక్ష కార్యదర్శులు చంటి సాల్మన్, కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయకుమార్ కోశాధికారి రాఘవ సహాయకార్యదర్శి మోహన్ ఉపాధ్యక్షులు గుర్రమ్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **మైదుకూరు:** ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని శుక్రవారం మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ నాయకులతో కలిసి మైదుకూరు పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.


బద్వేల్‌లో పొర్లు దండాలు పెడుతున్న మున్సిపల్ కార్మికులు

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

పోరుమామిళ్ల : గత ఆదివారం రంగసముద్రం సత్రం వద్ద కన్నకొడుకే తన తల్లిని వదిలివేస్తే వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, రామతులసి అక్కున చేర్చుకున్న విషయం విదితమే. కానీ ఆ అభాగ్యురాలైన అమ్మ శుక్రవారం కన్నుమూసింది. సేవాశ్రమం నిర్వాహకురాలు ముత్తుముల రామతులసి మాట్లాడుతూ రోడ్డు మీద దుర్బర జీవితం గడుపుతూ, ఒళ్ళంతా పురుగులు పారుడుతున్న ధనలక్ష్మి అనే అమ్మను ఆశ్రమానికి తీసుకువచ్చినప్పటి నుంచి కేవలం నీళ్ళు తప్ప మరేమి తినలేని పరిస్థితిలో ఉందని తెలిపారు. బద్వేలు ఆర్‌డిఒ ఆకుల వెంకట రమణ ఆమె కుటుంబం కోసం ఆరా తీసినా ఎటువంటి సమాచారం దొరకలేదన్నారు. అనారోగ్యంతో మరణించిన ఆ అమ్మకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు దాదన రోశిరెడ్డి, సుంకె వెంకటేశ్వర్లు, సురసుర మనోజ్ కుమార్, సిద్ధ శ్రీనివాసుల రెడ్డి అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

నేడు రావులపల్లెలో ఎమ్మెల్యే పర్యటన


ఖాజీపేట : మండల పరిధిలోని రావులపల్లెలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమాల నిమిత్తం శనివారం మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హాజరు కానున్నట్లు వైసిపి మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 గంటలకు రావులపల్లి గ్రామ సచివాలయం, వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆడుదాం ఆంధ్రపై సమీక్ష సమావేశం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై మున్సిపల్ ఆఫీస్‌లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ సచి వాలయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పారు. మండల, జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులను వారి క్రీడా సామర్థ్యాన్ని బట్టి జట్టు ఎంపిక చేయాలని చెప్పారు. సమావేశంలో వ్యాయాయ ఉపాధ్యాయులు రాజేశ్వరి, మాదవి లత, మంజుల, ఆర్వో గంగిరెడ్డి, దాశరథి, వినోద్ రెడ్డి, సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : దొరసానిపల్లి పంచాయతీ రామాపురంలో సిఎస్ఐ చర్చి నిర్మాణానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తన నిధులలో నుంచి రూ.25 లక్షలు మంజూరు చేస్తూ స్థానిక చర్చి పెద్దలకు శుక్రవారం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు సమన్యాయం జరుగు తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రామా పురంలోని స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తనను కలిసి చర్చి విషయమై చర్చించారన్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపించి రూ.25 లక్షలు మంజూరు చేశారన్నారు అనంతరం రామాపురం వైసిపి నాయకులు యాకోబు కుమారుడు, జడ్‌పి వైస్ చైర్మన్ జేస్తాది శారద తమ్ముని వివాహానికి ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వ దించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి, మున్సి పల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి,ఖాజా మొద్దీన్, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


చర్చి పెద్దలకు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఓబులాపురం రాజశేఖర్

'అధిష్టానమే న్యాయం చేయాలి'

కాశినాయన : టిడిపి అభివృద్ధి కోసం నియోజవర్గ వ్యాప్తంగా ఎంతో కృషి చేశానని, తనను పక్కన పెట్టి కొత్త వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించుకోవడం అన్యాయమని, తన బాధను, విన్నపాన్ని అధిష్టానానికి దృష్టికి తీసుకెళ్తానని గతంలో ఓబులాపురం రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల టిడిపి నాయకులు వెంకటరెడ్డి, బద్వేల్ మాజీ జడ్‌పిటిసి శిరీష, కలసపాడు మండల నాయకులు బాలిరెడ్డి ప్రహల్లాదరెడ్డి, పోరుమామిళ్ల మండల యువ నాయకులు చెరుకూరి రవి, నర్సాపురం టిడిపి సీనియర్ నాయకులు కర్నాటి వెంకటసుబ్బారెడ్డితో కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని, పార్టీ విజయానికి చేసిన సేవల గురించి శుక్రవారం మండల వ్యాప్తంగా తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను టిడిపి ఏమైనా అన్యాయం చేశానా, ఓడిపోయినా పార్టీ కోసం నిరంతరమూ కృషి చేశానని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలో పార్టీ విజయానికి కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని చెప్పారు. వారి వెంట అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కార్యాలయం ముట్టడి

ప్రొద్దుటూరు : 11రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడానికి నిరసనగా శనివారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు శాంతియుతంగా ఆందోళనా కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అన్నారు. మున్సిపల్ కార్యాలయంముట్టడి కార్యక్రమానికి అధికారులు మద్దతివ్వాలన్నారు. మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసి స్వచ్ఛందంగా మద్దతివ్వాలని పాలకవర్గాన్ని, అధికారులను విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబును సిఎం చేయడమే లక్ష్యం : 'పుట్టా

ఖాజీపేట : రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు విజయం సాధించడం తథ్యమని, వైసిపికి ఘోర పరాభవం తప్పదని మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం వైసిపి నుంచి పార్టీకి చెందిన సుంకేసుల గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి. ఎస్. చంద్ర భాస్కర్ రెడ్డి, గంగి రెడ్డి రాజేష్ కుమార్ రెడ్డి (చిన్న) తమ అనుచరు వర్గం తో పాటు బంధువులు, పలు కుటుంబాలు పెద్ద ఎత్తున వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. టిడిపిమండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు . ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

'హుకుం జారీ చేస్తే కోర్టుకు వెళ్తాం'

కడప సిటీ : 25 రోజులుగా అంగన్వాడీ వర్కర్స్, మున్సిపల్, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేస్తు ఉంటే ప్రభుత్వం విధుల్లో చేరాలని బెదిరించడం దుర్మార్గమని, హుకుం జారీ చేస్తే కోర్టుకు వెళ్తామని సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, బి మనోహర్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటామని చెప్పడం బెదిరించడానికి నిదర్శనం అన్నారు. గతంలో తమిళనాడు ప్రభుత్వం ఉద్యోగులను తీసేసినప్పుడు సుప్రీంకోర్టు తొలగించడం సరైనది కాదని, వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని తీర్పు ఇచ్చింది అని గుర్తు చేశారు. కార్మికులను చర్చల పేరుమీద కాలయాపన చేస్తూ అంగన్వాడీలను తీవ్ర మనోవేదన గురి చేయడం దారుణం అని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి తెలంగాణ కన్నా అదనంగా రూ. 1000 ఇస్తామని హామీ ఇచ్చారని, హామీని నెరవేర్చాలని 25 రోజులుగా సమ్మె చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్, అంగనవాడి, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించి, రూ. 26 వేలు వేతనం పెంచి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కోర్టులు ఇచ్చిన తీర్పు అనుగుణంగా పాలకులు, అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేశారు. సంఘీభావంగా ఈనెల 9న కడప నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహి స్తామని తెలిపారు. సమావేశంలో మీట్ లో సిఐటియు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోపి పాల్గొన్నారు.

ఆందోళన బాటలో ఆర్‌టిపిపి ఉద్యోగులు

వేతనాలు అందకపోవడంతో నేటి నుంచి ధర్నా

చీఫ్ ఇంజినీర్‌కు ఉద్యోగ సంఘాల నోటీసులు

ఎర్రగుంట్ల : ఆర్‌టిపిపి ఉద్యోగులు ఆందోళన బాట పట్టనున్నారు. డిసెంబర్‌కు సంబంధించిన వేతనాలు జనవరి 5వ తేదీ అవుతున్నా ఇవ్వకపోవడంతో శనివారం నుంచి ధర్నా చేయనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులు ఆర్‌టిపిపి చీఫ్ ఇంజనీర్ టి. నాగరాజుకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈనెలలో సంక్రాంతి పండుగ ఉండడంతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర నిరాశలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా వివిధ బ్యాంకుల్లో వ్యక్తిగత, హౌసింగ్, ఎడ్యుకేషన్, వాహన రుణాలను ఉద్యోగులు తీసుకున్నారని, ఐదో తేదీలోపు కంతులు చెల్లించకకుంటే అపరాధ రుసుములు, వడ్డీలకు వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని వాపోయారు. ఉద్యోగుల పిల్లలు విదేశాల్లో, వివిధ ప్రాంతాల్లో చదువు నిమిత్తం వెళ్లి ఉంటారని, వారి అవసరాలకు డబ్బులు పంపించాల్సి ఉంటుందని, వేతనాలు ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితిలో ఉద్యోగులున్నాని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వి .సుబ్బిరెడ్డి, కె . మహేశ్వర రెడ్డి, తిరుపాల్ రెడ్డి, రమణయ్య , వీర రెడ్డి, వెంకట స్వామి , కృష్ణయ్య , హరి ఓబుల రెడ్డి , జగదీష్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఆనందం

జమ్మలమడుగు రూరల్ : విద్యార్థులలో మానసిక ఆనందాన్ని కలిగించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని టికెఆర్ జీవనజ్యోతి హై స్కూల్ చైర్మన్ గురుదేవ్ రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పిఆర్ హైస్కూల్ మైదానంలో క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుదేవ్ రామిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు పిల్లలను ఎంతో ఉత్సాహంతో వివిధ ఆటల్లో పాల్గొనేలా చేశాయన్నారు. మానసిక ఆనందాన్ని, శారీరక ఉల్లాసాన్ని ఇచ్చామన్నారు. అంతకుముందు క్రీడలను మండల విద్యాశాఖ అధికారి రమణారెడ్డి, డాక్టర్ ఎం.ఎల్. నారాయణరెడ్డి, కరస్పాండెంట్ అమర్నాథ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు డి.సి గురు శేఖర్ యాదవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

శ్రీరామ్ ఫైనాన్స్ యాజమాన్యం రెండు కోట్లకు పైగా స్కాముకు పాల్పడిందని బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి చంద్రారెడ్డి పి వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు సిఐటియు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిగా శ్రీరామ్ ఫైనాన్స్ క్యాషియర్ గా పనిచేస్తున్న సౌజన్య రుణం తీసుకున్న బాధ్యతలు దగ్గర డబ్బులు తీసుకొని వారికి ఎలాంటి రసీదులు కానీ, ఆన్‌లైన్ కానీ చేయలేదన్నారు. డబ్బుతో పాటు బంగారం కూడా తీసుకొని దాదాపుగా రూ. 2 కోట్లకుపైగా స్కాంకు పాల్పడ్డారని తెలిపారు. తక్షణమే వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు డబ్బులు,బంగారం రికవరీ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో బాధితులతో కలిసి సిఐటియు న్యాయ పోరాటం చేస్తుందని తెలిపారు



పోరుమామిళ్ల : సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

సబ్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

మండలంలోని రామాయపల్లెలో నూతనంగా నిర్మించిన 32/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డి.సి గోవిందరెడ్డి, బద్వేల్ శాసన సభ్యులు డాక్టర్ సుధా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన సబ్ స్టేషన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నూతన సబ్ స్టేషన్‌తో నిర్మించడం వల్ల గ్రామాలలో విద్యుత్ సమస్యలు తొలగిపోతాయన్నారు. ప్రజలు, రైతులు, వివిధ రంగాల వారి సమస్యలు తీర్చడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు ఆదిత్య రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ సభ్యులు నాగార్జున రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల ఉపాధ్యక్షులు సి.బాష, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **మైదుకూరు**: వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించడం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మైదుకూరు మండల పరిధిలోని జి.వి. సత్రం కూడలి వద్ద 33/11 కెవి నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.3.5 కోట్లతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కేంద్రాన్ని ప్రారంభించామని చెప్పారు. నూతన సబ్ స్టేషన్ నిర్మించడంతో సంబ్యాలపేట సబ్ స్టేషన్‌లో ఓవర్ లోడ్ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. 1500 గృహ వినియోగదారులకు, 1000 మంది వ్యవసాయ వినియోగదారులకు లో వోల్టేజీ సమస్య పరిష్కారం లభించిందని అన్నారు. **బి. కోడూరు**: మండలం మున్నెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ కాంప్లెక్స్, కొత్తగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా ప్రారంభించారు.



మాట్లాడుతున్న ఎంఇఒ రవిశంకర్

వివేకానందుని అడుగుజాడల్లో నడవాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులు స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఎంఇఒ రవిశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జీవిత చరిత్ర, ఆయన సూక్తులు తెలిపే ఫోటో ప్రదర్శనను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గౌస్ మెడ్డిన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. దేశ, విదేశాల్లో ఆయన ఎన్నో ఉత్తేజపరిచే ఉపన్యాసాలు ఇచ్చి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. యువతకు ఆయన సూక్తులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ ఫోటో ప్రదర్శనను ఎంఇఒ- 2 వంశీకృష్ణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమతండ్రి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ వీరబ్రహ్మం వివేకానందుని ఫోటోలను సేకరించారన్నారు. ప్రస్తుతం ఫోటోలను విద్యార్థులకు చూపించేందుకు తమ కృషి చేస్తున్నామన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో ఈ ఫోటో ప్రదర్శను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు టీషర్టులు పంపిణీ

ప్రజాశక్తి- కలసపాడు

మండలంలో ఇటీవల నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పంచాయతీ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం టీషర్టులు, ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలల్లోని విద్యార్థులు, యువత కోసం ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, ఆమె తెలిపారు. దీని వల్ల మానసిక ఉల్లాసం, ఉత్తేజం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, మండల ప్రజా ప్రతినిధులు, ఇఓపిఆర్‌డి మురారి, ఏవో వరదరాజులు, జెసిఎస్ మండల కేంద్రంలోని చిత్ర రాజశేఖర్ రెడ్డి, ఎంపిపి నారాయణ, రాజుపాలెం సర్పంచ్, సుధా రామకృష్ణారెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జి అంకన్న గురివిరెడ్డి, కొత్తకోట సొసైటీ ప్రెసిడెంట్, పురుషోత్తంరెడ్డి, రాంబాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బ్రహ్మంగారిమఠం: మండలంలోని రేకలకుంట పంచాయితీ బి. రామాపురం సమీపంలో బొలు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు.. రేకలకుంట ఎస్‌సి కాలనీకి చెందిన తప్పెట దానమయ్య కుమారుడు తప్పెట భాస్కర్ (27) శుక్రవారం బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై ఆరాతీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

చెన్నూరు: స్థానిక వనం వీధిలోని ఒక ఇంటిలో చెన్నూరుకు చెందిన కటారం బ్రహ్మయ్య అనే వ్యక్తి, చుట్టుపక్కల గ్రామాల ప్రజల వద్ద నుండి రేషన్ బియ్యం సేకరించి అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. కర్నూలు రాష్ట్రంలోని బెంగాలు పేటకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎన్ఫోర్స్మెంట్ అధికారి పేక్ మాసుం బాషా ఆదేశాల మేరకు, కడప విజిలెన్స్ అధికారులు ఎంఆర్‌వోతో కలిసి శుక్రవారం తెల్లవారు జామున దాడులు నిర్వహించారు. బియ్యం ఉంచిన ఇంటిని తనిఖీ చేయగా అందులో 113 బస్తాలు(5270 కిలోలు) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు టి రెడ్డప్ప, ఈ. బాల గంగాధర్ రెడ్డి, మురళీకృష్ణ పట్టుబడిన బియ్యం విలువ రూ. 2,13,435 ఉంటుందని చెప్పారు. బియ్యం చెన్నూరుకు చెందిన కటారం బ్రహ్మయ్య అనే వ్యక్తిపై చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఒ సొజన్య, హెడ్ కానిస్టేబుళ్లు ఎస్ జనార్దన్ రావు, డి.రంతుబాషా పాల్గొన్నారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

వేంపల్లె : అక్రమంగా విక్రయాలు చేస్తున్న 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ చాంద్ బాషా తెలిపారు. సమాచారం మేరకు శుక్రవారం వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేయగా తిరుమల థియేటర్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న శేఖులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం బాటిళ్లను విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోంటామని సిఐ హెచ్చరించారు. దాడుల్లో కానిస్టేబుళ్లు కిరణ్, సుధాకర్ అలీ, మహేష్ పాల్గొన్నారు.

18లోగా మద్దాయి కోర్టుకు హాజరు కావాలి

మైదుకూరు: కాశినాయన మండలం ఉంగరపల్లె శాంతినగర్‌కు చెందిన చెంచుల విజయకుమార్ అనే ముద్దాయి ఈ నెల 18లోగా కోర్టుకు హాజరుకావాలని మైదుకూరు అర్బన్ ఎస్ఐ మద్దిలేటి కోరారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ ఒక కేసులో ముద్దాయి అయిన విజయ్ కుమార్ కోర్టుకు హాజరుకావడంలేదని నాన్ బెయిలబుల్ వారంటు జారీ చేసినట్లు తెలిపారు. ముద్దాయి ఎక్కడ ఉన్నా ఈనెల 18లోపు ప్రొద్దుటూరు కోర్టు ఎదుట కాని, మైదుకూరు పోలీస్ స్టేషన్ ఎదుట కాని హాజరు కావాలన్నారు. హాజరు కాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

అస్తవ్యస్తంగా ట్రాఫిక్

ఇబ్బందుల్లో వాహనదారులు పట్టని ట్రాఫిక్ పోలీసులు

ప్రజాశక్తి - పులివెందులటౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రోడ్లపై వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వచ్చింది. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. ప్రణాళిక లేకుండా ఆర్‌టిసి వాహనాలు నడుపుతున్నారని, బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆపడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని పలువురు వాపోతున్నారు. బస్టాండ్ మార్చడం, రోడ్డు మరమ్మతులు చేస్తుండడంతో మరో మార్గం లేకపోవడంతో మూడు నెలలుగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. విపరీతమైన రద్దీ పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పార్నపల్లి రింగ్ రోడ్డు మీదుగా బస్సులు మళ్ళించాల్సి ఉన్నా పోలీసులు ఈ దిశగా అడుగులు వేయకపోవడం వల్లే ట్రాఫిక్ సమస్య మరింత పెరుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. బైపాస్ రోడ్డు పనులు పనులు జరుగుతున్నందున వాహనదారులు పట్టణంలోకి ఎలా రావాలో అర్థం కాని ఆయోమయంలో ఉన్నారు. వాహనాలు రోడ్డుపైన ఆపడం వల్ల అక్కడా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం దీనిపై ప్రణాళికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేసి వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకుంటే తప్ప



ట్రాఫిక్‌తో నిలిచిపోయిన వాహనాలు

సమస్యకు పరిష్కారం లభించదని పట్టణ వాసులు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు చలానా వేయడానికి యాప్ పనిచేయడం లేదు. దీంతో వాహన దారులు ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపడం, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం వల్ల సమస్య మరింత తీవ్రమైంది.

ట్రాఫిక్ సమస్యపై అవగాహన కల్పించాలి

ట్రాఫిక్ సమస్యలపై దుకాణ దారులు, వాహనదారులకు అవగాహన కల్పి ంచడంలో అధికారులు పూర్తిగా విఫలమ య్యారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు అధికారులు వాహన దారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దిశగా పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించి ట్రాఫిక్ సమస్య లేకుండా లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వాహన పార్కింగ్‌లు ఏర్పాటు చేయాలి

పట్టణంలోని మెయిన్ బజార్ ప్రాంతం జనాలు , వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఎందుకంటే ఏ వస్తువు కొనాలన్నా బజార్‌కు వెళ్లాలి. ఇంత రద్దీగా ఉన్న బజారులో వాహన పార్కింగ్ మాత్రం లేదు. వాహనాలను మాత్రం దుకాణాల ముందు ఆపాల్సి ఉంటుంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్య జఠిలముగా మారుతుందని చెప్పవచ్చు. పార్కింగ్ ఏర్పాటు చేస్తే ఈ సమస్యను కొంతవరకు పరిష్కారమవుతుంది. ఈ దిశగా అధికారులు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే ఉపేక్షించేది లేదు : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రజాస్వామ్యం, ప్రజల జోలికి వస్తే తాను ఉపేక్షించేదిలేదని తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం టిబి రోడ్డులోని తన కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ మోహన్‌ను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిందన్నారు. బూత్‌ల వారీగా



మీడియాతో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

తాను అన్ని దొంగ ఓట్లు, మృతుల ఓట్లు ప్రత్యేక బృందాలతో తెప్పించుకొని పిర్యాదు చేశానన్నారు. అధికార పార్టీ వారి ఒత్తిడి వల్ల ఆయన సరిగా స్పందించలేదని, అక్రమమైన ఓట్లను తొలగించలేదని చెప్పారు. తన ఫిర్యాదు ఎన్నికల సంఘం స్వీకరించి దర్యాప్తు చేసి సస్పెండ్ చేసిందన్నారు. అధికార పార్టీ వారు తనపై అక్రమ కేసులు నమోదు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను హరిస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ తెలంగాణలో రాష్ట్ర డిజిపి లాంటి వారినే సస్పెండ్ చేశారన్నారు. అలాంటిది మీలాంటి అవినీతి అధికారులపై వారు చర్యలు తీసుకోరు అని ఎలా అనుకున్నారని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో పోలీసు వారు ట్రబుల్ మాంగ్లర్స్ అని, టిడిపి వారినే టార్గెట్ చేశారని, గూగుల్ మ్యాప్ ద్వారా సమాచారం సేకరిస్తున్నానని వాటిపై కూడా ఫిర్యాదు చేస్తానని తెలిపారు. త్వరలో బలమైన ఆధారాల ద్వారా సిఐ ఇబ్రహీం పై చర్యలు తప్పవన్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి-చెన్నూరు

రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని మండల పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. మండలంలోని కొండపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసమే వైద్య రంగం తీసుకొచ్చారని అన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కమలాపురం శాసనసభ్యులు పోచంపల్లి రవీంద్రనాథ్ రెడ్డి కృషితో అన్ని సచివాలయ పరిధిలో విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలకు ఖర్చు ఐదు లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కొండపేట సర్పంచ్ దొంగ చంద్ర యాదవ్ , గంగులయ్య, భాస్కర్ రెడ్డి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **బి. కోడూరు :** మండల పరిధిలోని ఐత్రంపేట గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు వినీత్ రాజ్ కుమార్, డాక్టర్ ప్రసన్న డాక్టర్, బస్వంత్ కుమార్ రెడ్డి శిబిరానికి వచ్చిన 295 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన మందులు అందజేశారు. కార్యక్రమానికి ఎంపిపి రామకృష్ణారెడ్డి, జడ్‌పిటిసి జావీదు, ఎంపిడిఒ, నాయకులు, పిహెచ్‌సి సిబ్బంది విలియం, ఆరోగ్య మిత్ర ఒ.సుధాకర్ రెడ్డి, ఫార్మసీ వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం హైమ, శాంతి జాను, రోహిణి, దేవిక, గౌతమి, సోమి, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.



చెన్నూరు : రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్

దువ్వూరు : అన్నపుశాస్త్రపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి 302 మంది హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, కె. శ్రీలత, గాయత్రి, రాజగోపాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ వికసిత హెల్త్ సూపర్‌వైజర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష లాంటి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైకాపా మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపిడిఒ సంపతి దివిజా కోరారు. మండలంలోని ఇడుపులపాయ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష - 2 కార్యక్రమాన్ని మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి ప్రారభించారు. అనంతరం స్పెషలిస్ట్ వైద్యుల చేత రోగులకు వైద్య పరీక్షలు చేశారు.

బిసిల పట్ల కపట ప్రేమ : పిసిసి



తులసిరెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందిస్తున్న మైనార్టీ నాయకులు

ప్రజాశక్తి - వేంపల్లె

బిసిల పట్ల వైసిపి టిడిపిలది కపట ప్రేమనని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం పోరుమామిళ్ళలకు చెందిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతతత్వ పోకడల వల్ల మైనార్టీల్లో అ భద్రత భావం ఏర్పడిందని చెప్పారు. ప్రాంతీయ పార్టీలైన వైసిపి టిడిపి, జనసేన పార్టీలు బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారిపోయాయని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. కాంగ్రెసు అధికారంలోకి వస్తే 6 సూత్రాలు అమలు చేస్తామన్నారు. మైనార్టీల చూపు కాంగ్రెస్ వైపు ఉన్నట్లు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాసు బ్రహ్మానందరెడ్డి ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జిఒ జారీ చేశారని పేర్కొన్నారు. 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. దీని వల్ల లక్షాలాది మంది బిసిలు సర్పంచులుగా ఎన్నిక అయినట్లు చెప్పారు. 2008లో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిసి విద్యార్థులకు ఫీజు రీయంబర్సమెంట్, స్కాలర్ షిప్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. బిసిల రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం చిత్త శుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. బిసిలకు న్యాయం చేశామని టిడిపి, వైకాపా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెసు మైనార్టీ నాయకులు అన్వర్, సాహెబ్, జుబేద పాల్గొన్నారు.

రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో నిర్వహిస్తున్న డ్రెయినేజీ కాలువలు, సిసి రోడ్డు పనులు నాసిరకంగా ఉన్నాయని, నాణ్యతగా చేపట్టేలా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆరోపించారు. శుక్రవారం వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో చేపట్టిన డ్రెయినేజీ కాలువలను, సిసి రోడ్లను టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా పనులు చేయక పోవడంతో పాటు నాసిరకంగా ఉన్నా యన్నారు. రెండు నెలలుగా పులివెందుల రోడ్డులో సిసి రోడ్డు వేస్తునే ఉన్నారని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. సిసి రోడ్డుకు, డ్రెయినేజీ కాలువలకు నీటితో క్యూరింగ్ చేయడం లేదని విమ ర్శించారు. రోడ్డు భవనాల శాఖ నిధులు కింద దాదాపు రూ. 45 కోట్లతో పనులు జరుగుతున్నప్పటికి అధికారుల పర్యవేక్షణ కొరవడిందని చెప్పారు. సిసి రోడ్డుకు, డ్రెయినేజీ కాలువలకు ఒక సారి కూడా క్యూరింగ్ చేసిన పాపాన లేదన్నారు. నాణ్యత కొరవడడంతో రోడ్డు దెబ్బ తినే అవకాశం ఉందని చెప్పారు. కలవర్టులు ఉన్న చోట్ల త్వరితగతిన పనిచేయడం లేద న్నారు. రోడ్డు, డ్రెయినేజీ కాలువలు పనులు ఇంకా రెండు నెలలైనా పూర్తి కాదని చెప్పారు. గండి -కడప రోడ్ల పరిస్థితి ఇంకా ఎన్ని నెలలు అవుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. వేంపల్లెలో తాగునీటి పైపులను వేసి దాదాపు 40 సంవత్సరాలు అవుతుందని, అ పైపులు దెబ్బ తిన్నాయని తెలి పారు. నీటి పైపులు ముందు వేయకుండా డ్రెయినేజీ కాలువలు వేయడం ఏమీటనీ అధికారులను ఆయన ప్రశ్నించారు. రోడ్డు భవనాల శాఖ అధి. కారులు నాణ్యతగా పనులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పనులు నత్తనడకన జరగడం వల్ల ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పనులు నిలిచి పోయే అవకాశం ఉందని చెప్పారు. కాబట్టి ఎక్కువ మంది కూలీలను పెట్టి పనులు త్వరితగతిన పనులు చేయించాలని కోరారు. అలాగే రోడ్డుకు, డ్రెయినేజీ కాలువలకు క్యూరింగ్ చేయించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనార్టీ కార్యదర్శి అల్లాబకష్, హబీబ్, పాల్గొన్నారు.



పనులను అడ్డుకుంటున్న స్థానికులు

సిసి రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని ఎర్రగుడిపాడు రస్తాలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డును శుక్రవారం స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు నుంచి పూర్తిగా వేయకుండా మధ్యలో కొద్ది బాగాన మాత్రమే రోడ్డు నిర్మిస్తున్నారని అన్నారు. మధ్యలో మాత్రమే రోడ్డు ఎత్తు పెంచి వేయడం వల్ల ఇళ్లల్లోని నీరు ఎటూ వెళ్లలేక దిగువనున్న వీధుల వెంబడి ప్రవహిస్తుందని, పైగా పక్కనున్న ఇళ్లల్లోకి వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నిర్మించిన రోడ్డులో నీరు ఎటు పోలేక రోడ్డుపైనే నిలిచిందని పేర్కొన్నారు. ఇలా రోడ్డు వేయడం వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు. నూతనంగా నిర్మించిన రోడ్డును తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. సచివాలయ ఇంజినీరింగ్ సెక్రటరీలు అక్కడికి చేరుకొని ప్రజలతో చర్చించి నీరు నిలబడకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమనిగింది. అనంతరం యధావిధిగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహిద్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 కేలండర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎన్నో రకాలుగా మంచి జరిగిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలని విద్యార్థి విభాగం నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు గురు సాయిదత్త, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు జయకర్, అబ్దుల్, రుద్ర సేన, సోషల్ మీడియా కో -కన్వీనర్ షర్ఫుద్దీన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విఆర్ఎ సమస్యల పరిష్కారానికి 'సజ్జల' హామీ

ప్రజాశక్తి-అట్లూరు

రాష్ట్రంలో 27 వేల మంది విఆర్ఎల ఎదుటురొంటున్న సమస్యలపై ఎపి విఆర్ఎ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం శుక్రవారం ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృ ష్ణారెడ్డిని కలిసి వివరించారు. విఆర్ఎలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలనే తక్షణమే అమలు చేఆయలని కోరారు. ముఖ్యమంత్రి విఆర్ఎలకు ఇచ్చిన హామీల ప్రకారం వేతనాలు పెంచాలని డిఎ పెంపుదల జిఒను విడుదల చేయాలని, ఎన్నో ఏళ్లుగా



సజ్జలతో మాట్లాడుతున్న నల్లిపోగు నాగేశం

తహశీల్దార్ కార్యాలయంలో నామినీలుగా పనిచేస్తున్న వారిని వన్‌టైం సెటిల్‌మెంట్ శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని పేర్కొన్నారు. 5 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన విఆర్ఎలకు వారి విద్యార్హతలకు అనుగుణంగా విఆర్ఒ, అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్లుగా ఉద్యోగోన్నతులు కల్పించి ఆదుకోవాలని కోరారు. స్పందించిన సజ్జల త్వరలో విఆర్ఎల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన్ను కలిసిన వారిలో పలువురు అసోయేషన్ నాయకులు పాల్గొన్నారు.

'ఉయ్యాలవాడ' విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దువ్వూరు

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణకు ప్రతి రెడ్డి బిడ్డ హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 7 న అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో రెడ్డి సోదరులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్మ వెంకటేశ్వర రెడ్డితో కలిసి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు ,రెడ్డి కులస్తుల ముద్దుబిడ్డ, ఆంగ్లేయులను తరిమి కొట్టి, గడగడలాడించారని చెప్పారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో పల్లె నాగిరెడ్డి, కోట శివశంకర్ రెడ్డి, బి.రామ గోపాల్ రెడ్డి, డి.సుబ్బారెడ్డి,బి. కిరణ్ కుమార్ రెడ్డి, అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బి.కొండారెడ్డి, నారుపల్లె లక్ష్మినారాయణ రెడ్డి,రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రోషన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని వై.కొత్తపల్లెలో రామనాథరెడ్డి అనే వ్యక్తి తన కిరాణా కొట్టులో మద్యం బాటిళ్లు విక్రయిస్తుండగా అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచామని చెప్పారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో అనధి. కారికంగా మద్యం విక్రయాలు చేస్తున్నట్లయితే ఆయా గ్రామాలలు తమ దృష్టికి తేవాలని వారి పేర్లను గోప్యంగా ఉంచి, తగిన పారితోషికం ఇస్తామని పేర్కొన్నారు.

పనులు వెంటనే చేపట్టాలి


ప్రజాశక్తి-కలసపాడు

మండలంలో ఎంపీ నిధులతో మంజూరై సిసి రోడ్ల పనులను వెంటనే చేపట్టాలని ఇఒ పిఆర్‌డి మురారి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో రోడ్లు అభివృద్ధి కోసం రూ. 20 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కొన్ని గ్రామపంచాయతీలలో ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలినవి కూడా ఆ గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల ఇన్‌ఛార్జి అంకన్న గురివిరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై సమీక్ష

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

ఉపాధి హామీ పనులపై పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, నియోజకవర్గంలోని ఎంపిడిఒలు, ఉపాధి సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఉపాధి



మాట్లాడుతున్న పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

పని దినాలు, చేయబోయే పనుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చేపట్టే ఉపాధి పనులు, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. చక్రాయపేట సురభి నాటకానికి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందని అలాంటి కళారూపాన్ని పట్టణంలోని రాణి తోపులో ఈనెల 13 నుంచి 18 వరకు ప్రదర్శించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కళారూపాలకు ఆదరణ తగ్గుతున్న క్రమంలో కళాకారులను ప్రోత్సహించే నేపథ్యంలో వీటిని ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపిడిఒలు, ఎపిఒలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.